## విలేకరులు కావలెను

హిందుస్థాన్ మీడియా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
9000306455

hindustanmedia333@gmail.com APTEL / 2004 / 19136

# హిందుస్థాన్ మీడియా

తెలుగు దిన పత్రిక

సామాన్యుడి నేస్తం




ఎడిటర్ : తాడెం. ప్రశాంత్ సిద్దిపేట సంపుటి : 1 సంచిక : 48 మంగళవారం జూన్ 16 2026, పేజీలు - 4 వెల :2/-

# 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు



**వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరం..**
**విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలి..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హిందూస్థాన్ మీడియా

వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు ఎదురుకాకుండా ముందస్తుగానే అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే, వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంచాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తూ రాబోయే 3 నుంచి 4 రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరించే అవకాశం ఉందని, ముఖ్యంగా ఈ నెల 19వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు ఊపందుకుని వారం రోజులపాటు కొనసాగవచ్చని వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం మంత్రి గారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అప్రమత్తం చేస్తూ అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 8న దక్షిణ తెలంగాణలోకి ప్రవేశించి జోగులాంబ గద్వాల జిల్లాను ఆవరించగా, ప్రస్తుతం హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా ఉత్తర సరిహద్దు కొనసాగుతోందన్నారు. జూన్ 14 నాటికి దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాలు, మధ్య తెలంగాణలోని చాలా జిల్లాలను రుతుపవనాలు తాకాయని తెలిపారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి ఇప్పటివరకు 49.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లతో పోలిస్తే సుమారు 10 శాతం లోటు ఉందని పేర్కొన్నారు. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బందితో నిరంతరం సమన్వయం కొనసాగించాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షాల తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అన్ని జిల్లాల అధికారులు నిరంతర అప్రమత్తతతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



## దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు

**కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు**

**-కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు**
**-కష్టపడే నాయకుడని ప్రశంసలు**
**-బొగ్గు, గనుల రంగంలో సంస్కరణలు చేపట్టారని కితాబు**
**-అమిత్ షా సహా ఇతర కేంద్ర మంత్రులూ శుభాకాంక్షలు**

హిందూస్థాన్ మీడియా

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మెట్రో నిధులు రూ.13,600 కోట్లు ఇవ్వండి


**కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్**

- హైదరాబాద్ మెట్రో కోసం రూ.13,600 కోట్లు విడుదల చేయాలని కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్
- నిధుల విడుదలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు
- మెట్రో ఫేజ్-2 నిర్మాణంలో భాగస్వామ్యంపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి
- సహకరించకపోతే కనీసం చీజ అయినా ఇవ్వాలని ప్రభుత్వ వాదన
- తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని రేవంత్ రెడ్డి విమర్శ

హిందూస్థాన్ మీడియా

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 రీఫైనాన్సింగ్ కోసం ఉద్దేశించిన రూ.13,600 కోట్ల టర్మ్ లోన్‌ను తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, మెట్రో ఫేజ్-2 నిర్మాణంలో కేంద్రం భాగస్వామిగా ఉంటుందో లేదో స్పష్టం చేయాలని, లేదంటే రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా పనులు చేపట్టేందుకు నిరభ్యంతర పత్రం ఇవ్వాలని కోరారు. ఎల్‌డటీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం మెట్రో ఫేజ్-1ను స్వాధీనం చేసుకున్న తర్వాత, అధిక వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు జపాన్ ఏజెన్సీ నుంచి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రుణం పొందినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. జపాన్ ఏజెన్సీ ఇప్పటికే నిధులను బదిలీ చేసిందని, కానీ జూన్ 1న రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆ మొత్తాన్ని కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణకు నిధులు రాకుండా అడ్డుకోవాలని కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి కోరారని విమర్శించారు. "ఈ రోజు తెలంగాణకు రావాల్సిన రూ.13,600 కోట్లను విడుదల చేసే బాధ్యతను కిషన్ రెడ్డి తీసుకుంటారా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్‌డటీ సంస్థ ఫేజ్-1లో ఏటా రూ.400 కోట్ల నష్టాలను చవిచూస్తోందని, దీంతో వారు ఫేజ్-2 నిర్మాణానికి అంగీకరించలేదని రేవంత్ గుర్తుచేశారు. కేంద్రం సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను టేకోవర్ చేసిందని, ఇప్పుడు నిధులు రాకుండా అడ్డుకోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ జోక్యం చేసుకుని తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





# పనితి సైదులు ఆధ్వర్యంలో

-పండుగగా, కోలాహలంగా...
-డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు...
-అశేషంగా హాజరైన మహిళలు కార్యకర్తలు...
-మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు..
-కేక్ కట్ చేసిన వైరా ఎమ్మెల్యే
మాలోత్ రాందాస్ నాయక్...
-మహిళలకు చీరలు పంపిణీ...
-పనితి సైదులను అభినందించిన వైరా ఎమ్మెల్యే...

హిందూస్థాన్ మీడియా



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏడో వార్డులోని మల్లు బట్టి నివాసంలో... ఈ జన్మదినం వేడుకలను నిర్వహించారు... వందలాదిమంది మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై.. ఈ వేడుకల్లో పాల్గొన్నారు... తొలుత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మల్లుబట్టి జన్మదిన వేడుక సందర్భంగా యువకులు రక్తదానం చేశారు... అనంతరం బర్త్డే కేక్ ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో పాటు ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఉషా దంపతులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు... ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపకర్తగా వ్యవహరించి. ప్రజా నాయకుడిగా జన హృదయాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రజా పాలన నిర్వహిస్తూ... ప్రజా గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. మల్లు బట్టి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడు మంచి ఆయుష అనుగ్రహించాలని... ప్రజాసేవలో ఎన్నో దారిద్రానికి దిగునున్న కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు... మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఇంత గొప్పగా... సామాజిక సేవా కార్యక్రమం తో నిర్వహించిన ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు...ఈ కార్యక్రమం లో పోటు మధు, చెరుకూరి శ్రీను, పైడిపల్లి శ్రీను,దార వెంకన్న,పణితి వెంకటేశ్వర్లు',వార్డు అల్లు బుజ్జిబాబు దారా బాబు, అక్బర్ ఖమ్మం మీరా షేక్ మస్తాన్ మీరా పణితి గిరి పణితి నాగార్జున్ పణితి అబ్బాస్ దారా సుధాకర్ కాంద్ర శ్రీను కంద్రా రామయ్య పణితి బ్లెస్సన్ అల్లు రమేష్, దార అభిషేక్ కంద్రా ఆనంద్ కంద్రా రాజేష్ ( పండు)సాయి అనిల్ దార చింటూ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
-ప్రజావాణిలో ప్రజల అర్జీలు
స్వీకరించిన జిల్లా కలెక్టర్..

హిందూస్థాన్ మీడియా



ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీఎన్ఎస్ 2.0 అమలు కేసుల వివరాలు సకాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి

-వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన రక్షణ పరమైన చర్యలు చేపట్టాలి..
-నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్..

హిందూస్థాన్ మీడియా



ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ సీసీటీఎన్ఎస్ 2.0 పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల పరిమితిలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వర్షాకాలం ప్రారంభ నేపద్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ లను నిశితంగా పరిశీలించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధి కారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితురాలికి న్యాయం జరిపించే వరకు వదిలేది లేదు

-నిందితుడుని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలి..
-రాష్ట్రంలో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా ఉంది. .
-నిమ్స్‌లో బాధితురాలిని పరామర్శించిన బీజేపీ అగ్రనేతలు..

హిందూస్థాన్ మీడియా



హైదరాబాద్ :రాష్ట్రంలో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా మారిందని, శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిందనడానికి ఖమ్మం నగరంలో జరిగిన అమానుష ఘటనే నిదర్శనమని భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం ఖమ్మంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై గౌస్ పాషా అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, ఐదు అంతస్తుల భవనం పైనుంచి కిందికి తోసి హతమార్చేందుకు ప్రయత్నించిన ఘటనపై వారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాక్షసత్వాన్ని తలపించే ఈ దారుణమైన ఘటనలో ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని సోమవారం బీజేపీ బృందం స్వయంగా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దేవకీ వాసుదేవరావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలిని స్వయంగా పరీక్షించిన నాయకులు, ఆమె తీవ్రమైన ట్రోమాలో ఉందని, ఎవరైనా తాకితే భయంతో ఉలిక్కిపడుతోందని, బాలిక వెన్నుముక దెబ్బతినడంతో రెండు కాళ్లు పక్షవాతానికి గురయ్యాయని వివరించారు. శరీరమంతా మల్టిపుల్ ఫ్రాక్చర్లు, చేతులు, పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయని, పన్నెండేళ్ల బాలికపై 57 ఏళ్ల వ్యక్తి చేసిన ఈ రాక్షస చర్యను మానవీయ కోణంలో ఎవరూ క్షమించలేరని వారు పేర్కొన్నారు. నిందితుడు రౌడీషీటర్ అని అందరికీ తెలిసి కూడా ప్రభుత్వం అతడిని కాపాడే ప్రయత్నం చేస్తోందని, ఇటువంటి వ్యక్తులపై చర్యలు లేకపోవడం వల్లనే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో సుమారు 563 పోక్సో కేసులు నమోదయ్యాయని, రికార్డు అయినవే ఇన్ని ఉంటే, ఫిర్యాదు చేయలేనివి ఇంకా ఎన్ని ఉంటాయోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే బాధితురాలిని ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆపై నిమ్స్‌కు తరలించినా, ప్రభుత్వం తరఫున కనీస ఆర్థిక సహాయం అందలేదని వారు ఆరోపించారు. స్థానిక రాజకీయ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు ఈ కేసును మాఫీ చేయడానికి ప్రయత్నించారని, వారి వివరాలను ఆర్‌టిఐ ద్వారా సేకరిస్తున్నామని, నిందితుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, బాలికకు జీవితాంతం తోడుగా ఉండేలా ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు స్పష్టం చేశారు. నిందితుడిని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని, లేనిపక్షంలో కేసును తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. బాధితురాలికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన న్యాయం జరగాలని, నిందితుడికి కఠిన శిక్ష పడేవరకు బీజేపీ పోరాటం ఆపేది లేదని వారు హెచ్చరించారు. హోం మంత్రి, ముఖ్యమంత్రి కనీసం పరామర్శించే మానవత్వం చూపకపోవడం సిగ్గుచేటని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితురాలికి మెరుగైన వైద్యం, తగిన ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు మేకల నాగేందర్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బోయల వెంకట్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పమ్మి అనిత, మంద సరస్వతి, ఫణి కుమారి , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



హిందూస్థాన్ మీడియా

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# క్రీడలు

## ఇండియా వర్సెస్ పాకిస్థాన్ -గొడవ

ఫేక్ వీడియో వైరల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందర్నీ అట్రాక్ట్ చేస్తోంది. అలాగే కన్ఫ్యూజ్ కూడా చేస్తోంది. ఏది మంచో ఏది చెడో తెలియని సందర్భం ఎదురవుతోంది. కొన్ని ఏఐ వీడియోలు ఇక జనాలను తీవ్ర టెన్షన్‌లోకి నెట్టేస్తున్నాయి. ఇక టీ20 వరల్డ్‌కప్‌లో భారత, పాక్ క్రికెటర్లు గొడవపడినట్లు సృష్టించిన ఓ ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇది ఏఐ జమానా. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందర్నీ అట్రాక్ట్ చేస్తోంది. అలాగే కన్ఫ్యూజ్ కూడా చేస్తోంది. ఏది మంచో ఏది చెడో తెలియని సందర్భం ఎదురవుతోంది. కొన్ని ఏఐ వీడియోలు ఇక జనాలను తీవ్ర టెన్షన్‌లోకి నెట్టేస్తున్నాయి. వీడియో మాయాజాలంతో క్రికెట్ అభిమానుల్ని కొందరు బోల్తా కొట్టిస్తున్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఇండియా తలపడింది. ఆ మ్యాచ్‌లో 64 రన్స్ తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. కానీ హర్మన్‌ప్రీత్ సేన, పాక్ క్రికెటర్ల మధ్య గొడవ జరిగినట్లు ఓ వీడియో వైరల్ అవుతోంది. కానీ వాస్తవానికి మ్యాచ్‌లో అలాంటి సందర్భం ఏదీ చోటుచేసుకోలేదు. భారతీయ బ్యాట్‌వుమెన్‌ను ఓ పాకిస్తానీ క్రికెటర్ రెచ్చగొట్టినట్లుగా ఆ వీడియోలో ఉన్నది. ఆ సమయంలో భారత బ్యాటర్ కూడా పాక్ ప్లేయర్‌పై చేయి చేసుకున్నట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఇక అంపైర్లు వచ్చి ఆ గొడవను సద్దుమణిగేలా చేశారు. వాస్తవానికి మ్యాచ్‌లో ఇలాంటి ఘటన ఏమీ జరగలేదు. కానీ కృత్రిమ మేధతో సృష్టించిన ఆ ఫేక్ వీడియో క్రికెట్ అభిమానులను గందరగోళంలోకి నెట్టేసింది. ఆ ఫేక్ వైరల్ వీడియోను ఓసారి మీరూ చూడండి. టీ20 వరల్డ్ కప్‌ను భారత్ అద్భుత విజయంతో ఆరంభించింది. బ్యాటింగ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68), బౌలింగ్‌లో దీప్తి శర్మ (5/10), తెలుగమ్మాయి శ్రీచరణి (3/21) విజృంభించడంతో ఆదివారం జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో టీమిండియా 64 రన్స్ తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన భారత్ తొలుతనిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల స్కోరు సాధించింది.మంధానతో పాటు హర్మన్‌ప్రీత్ (35 బంతుల్లో 4 ఫోర్లతో 36), రిచా ఘోశ్ (17 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 34 నాటౌట్) సత్తా చాటారు. పాక్ బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా సనా (2/33), సాదియా ఇక్బాల్ (2/41) రెండేసి వికెట్లు తీశారు. అనంతరం దీప్తి, చరణి స్పిన్ వలలో చిక్కిన పాక్ 17 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ మునీబా అలీ (41) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. 17న జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది.



## వినీసియస్ గోల్ -గట్టెక్కిన బ్రెజిల్

ఫిఫా వరల్డ్ కప్‌లో టైటిల్ ఫేవరెట్ బ్రెజిల్‌కు తొలి మ్యాచ్‌లోనే గట్టి సవాల్ ఎదురైంది. శనివారం అర్ధరాత్రి మొరాకోతో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో వినీసియస్ జూనియర్ చేసిన అద్భుతమైన గోల్‌తో సాంబా టీమ్ ఓటమి తప్పించుకుంది. ఈస్ట్ రూథర్‌ఫోర్డ్ (యూఎస్) : ఫిఫా వరల్డ్ కప్‌లో టైటిల్ ఫేవరెట్ బ్రెజిల్‌కు తొలి మ్యాచ్‌లోనే గట్టి సవాల్ ఎదురైంది. శనివారం అర్ధరాత్రి మొరాకోతో జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో వినీసియస్ జూనియర్ చేసిన అద్భుతమైన గోల్‌తో సాంబా టీమ్ ఓటమి తప్పించుకుంది. టాప్-10 జట్ల మధ్య ఈ థ్రిల్లింగ్ ఫైట్ 1-1తో డ్రాగా ముగిసింది. 21 నిమిషంలోనే ఇస్మాయిల్ సైబారి కొట్టిన గోల్‌తో మొరాకో 1-0తో ఆధిక్యం అందుకుంది. దాంతో స్టేడియంలోని బ్రెజిల్ అభిమానులు ఒక్కసారిగా నిశ్శబ్దంలో మునిగిపోయారు. అయితే లెఫ్ట్ వింగర్ వినీసియస్ జూనియర్ ప్రత్యర్థి డిఫెన్స్‌లోకి చొచ్చుకెళ్లాడు. 32వ నిమిషంలో మొరాకో గోల్ కీపర్ యాసిన్ బౌనౌను దాటుకుంటూ బంతిని నెట్ లోకి పంపి స్కోరు 1-1తో సమం చేశాడు.దఆ తర్వాత మరో గోల్ రాకపోవడంతో మ్యాచ్ డ్రా అయింది. ఇదే గ్రూప్ లో స్కాట్లాండ్ 1-0 తేడాతో హైతీపై విజయం సాధించగా..గ్రూప్-డిలో ఆస్ట్రేలియా 2-0తో తుర్కియే జట్టును ఓడించింది. మరోవైపు ప్రపంచకప్‌లో ఖతార్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్-బి లో భాగంగా స్విట్జర్లాండ్‌తో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఆఖరి నిమిషంలో గోల్ కొట్టి 1-1తో డ్రా చేసుకుంది. తద్వారా ప్రపంచకప్ చరిత్రలో ఖతార్ తొలి పాయింట్ అందుకుంది. ఫస్టాఫ్‌లోనే లభించిన పెనాల్టీకి స్విస్ ప్లేయర్ బ్రీల్ ఎంబోలో గోల్ కొట్టాడు. నిర్ణీత సమయం ముగిసే వరకూ ఆధిక్యాన్ని కాపాడుకోవడంతో స్విస్ టీమ్ విజయం ఖాయం అనిపించింది. కానీ, ఇంజూరీ టైమ్ 94వ నిమిషంలో హోమామ్ అమిన్ అందించిన క్రాస్‌ను బౌలెం ఖౌఖి హెడర్ ద్వారా గోల్ పోస్ట్‌లోకి పంపి మ్యాచ్‌ను డ్రా చేశాడు.



## ఫెరారీ కారుతో హామిల్టన్ తొలి విజయం

మోంట్‌మెలో (స్పెయిన్) : ఫార్ములా వన్ స్టార్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫెరారీ జట్టులో చేరిన రెండేండ్ల తర్వాత తొలి రేసు విజయాన్ని అందుకున్నాడు. ఆదివారం హోరాహోరీగా జరిగిన బార్సిలోనా గ్రాండ్ ప్రి రేసులో హామిల్టన్ అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచాడు. గతంలో మెర్సిడెస్ జట్టు తరఫున 2024 జూలైలో బెల్జియం జీపీ గెలిచిన హామిల్టన్.. మళ్లీ ఇన్నాళ్లకు ఓ రేసులో నెగ్గాడు. దీంతో అతని కెరీర్ రికార్డు విజయాల సంఖ్య 106కు చేరింది. రేసులో దూసుకెళ్లిన హామిల్టన్.. పోల్ పొజిషన్ నుంచి రేసును ఆరంభించిన జార్జ్ రస్సెల్‌ను వెనక్కి నెట్టి మరీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. లూయిస్ అందరికంటే వేగంగా (1:32:28.105సె) పోడియం ఫినిష్ చేయగా. మెర్సిడెస్ డ్రైవర్ రస్సెల్ (+19.561సె) రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు.




# బిజినెస్

## భారత ఆర్థికవ్యవస్థ సంతృప్తికరంగానే ఉంది

### - నిర్మలా సీతారామన్



భారత ఆర్థికవ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టంచేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026' లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి' అని అన్నారు. కేవలం ఆర్థికవృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత ఆర్థికవ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టంచేశారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదని, వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టంచేశారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్రమంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు.

## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

### - బలపడ్డ రూపాయి



అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కీలక పరిణామాల ప్రభావంతో నేడు ఫారెక్స్ మార్కెట్ లో అమెరికా డాలర్ తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ బలపడింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో ముడి చమురు ధరలు పతనం కావడంతో రూపాయి ఏకంగా 58 పైసలు లాభపడింది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో 94.70 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన రూపాయి.. ఆ తర్వాత మరింత పుంజుకుని 94.60 వద్ద స్థిరపడింది. గత సెషన్‌లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 95.18 వద్ద ముగిసింది. అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతూ శాంతి ఒప్పందం కుదిరిందని, దీనిలో భాగంగా వ్యూహాత్మక హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం ఈ సానుకూల పరిణామాలకు ప్రధాన కారణమైంది. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ శుభాకాంక్షలు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ఈ వారంలో స్విట్జర్లాండ్‌లో అధికారికంగా సంతకాలు జరగవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచంలోని ఐదో వంతు ముడి చమురు రవాణా జరిగే ఈ కీలకమైన జలమార్గం తిరిగి తెరుచుకోనుండటంతో సరఫరాపై ఆందోళనలు తొలగిపోయాయి. ఈ ప్రకటనతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర దాదాపు 5 శాతం పడిపోయి 83 డాలర్లకు చేరగా.. యూఎస్ డబ్ల్యూటీఐ కూడా 5 శాతానికిపైగా తగ్గి 80 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ముడి చమురు ధరలు తగ్గడం భారత్‌కు పెద్ద ఊరటనిచ్చే అంశమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటైన భారతదేశానికి ధరలు తగ్గడంవల్ల దిగుమతి బిల్లు గణనీయంగా తగ్గుతుంది. అందరికీ శుభాకాంక్షలు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ఈ వారంలో స్విట్జర్లాండ్‌లో అధికారికంగా సంతకాలు జరగవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచంలోని ఐదో వంతు ముడి చమురు రవాణా జరిగే ఈ కీలకమైన జలమార్గం తిరిగి తెరుచుకోనుండటంతో సరఫరాపై ఆందోళనలు తొలగిపోయాయి. ఈ ప్రకటనతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. ఇది దేశ కరెంట్ అకౌంట్ లోటుపై ఒత్తిడిని తగ్గించి, ఆర్థికవ్యవస్థకు మేలు చేస్తుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా డాలర్ బలహీనపడటం, యూఎస్ ట్రెజరీ ఈల్డ్స్ తగ్గడం, ఆసియా మార్కెట్లలో సానుకూల వాతావరణం వంటివి కూడా రూపాయి బలోపేతానికి దోహదపడ్డాయి.

## అమెజాన్‌లో పెరిగిన ద్విచక్ర వాహన సేల్స్



ఈ- కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ద్విచక్ర వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కస్టమర్లు ఎగబడి బుకింగ్ చేసుకోవడంతో గడిచిన ఏడాదికాలంలో ద్విచక్ర వాహన అమ్మకాలు రెండింతలు పెరిగాయని తాజాగా వెల్లడించింది. ప్రీమియం, ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక డిమాండ్ నెలకొన్నదని పేర్కొన్నది. ప్రస్తుతం కంపెనీ ప్లాట్‌ఫాంలో 20కి పైగా ఎలక్ట్రిక్, ప్రీమియం, కమ్యూటర్ సెగ్మెంట్‌కు చెందిన వాహనాలు ఉన్నాయి.

# టీవీ నటి సంచితా ఉగాలే ఆత్మహత్య



టీవీ నటి సంచితా ఉగాలే ఆత్మహత్య చేసుకున్నది. కుమ్‌కుమ్ భాగ్య సీరియల్‌లో ఆమె కీలక పాత్ర పోషించింది. ఆమె వయసు 22 ఏళ్లు. కుమ్‌కుమ్ భాగ్య టీవీ షోతో ఆమె పాపులర్ నటిగా మరిింది. చావా చిత్రంలో కూడా ఆమె నటించింది. సంచితా ఆత్మహత్యతో ఆమె అభిమానులు షాక్‌లోకి వెళ్లారు. ఆత్మహత్య చేసుకోవడానికి కొన్ని గంటల ముందు ఆమె తన సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు షేర్ చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. ముంబైలోని నలసోపోరా ప్రాంతంలో తన పేరెంట్స్, సోదరితో కలిసి ఉంటోంది. ఆత్మహత్య ఘటన జరిగిన సమయంలో ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏ కారణం చేత ఆమె ఆత్మహత్యకు పాల్పడిందో ఇంకా స్పష్టంగా తెలియదు. రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు నటి సంచితా ఉరి వేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. టీవీ నటి సంచితా ఉగాలే ఆత్మహత్య చేసుకున్నది. కుమ్‌కుమ్ భాగ్య సీరియల్‌లో ఆమె కీలక పాత్ర పోషించింది. ఆమె వయసు 22 ఏళ్లు. కుమ్‌కుమ్ భాగ్య టీవీ షోతో ఆమె పాపులర్ నటిగా మారింది. చావా చిత్రంలో కూడా ఆమె నటించింది. ఆమెను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లినా.. మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. యాక్సిడెంటల్ డెత్ రిపోర్టును రిజిస్టర్ చేశారు.

# వెంకటేష్-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్‌కి డిఫరెంట్ టైటిల్

## – ట్రైలర్‌పై అనిల్ రావిపూడి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆయన, ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరించే కథలతో దాదాపు 100 శాతం విజయాల రికార్డును కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఖీ2', 'ఖీ3' వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తి స్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఆయన, ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరించే కథలతో దాదాపు 100 శాతం విజయాల రికార్డును కొనసాగిస్తున్నారు. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'సింగ్ గీతం' గోల్డెన్ బ్లాక్‌బస్టర్



ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిర్మాత నాగ్ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా మేము ట్రైలర్లు, ప్రమోషన్లతో సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి చాలా కష్టపడతాం. కానీ నాగ్ అశ్విన్ మాత్రం ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేసి విజయం సాధించారు. ఆ ఫార్ములా నాకు బాగా నచ్చింది. ఇకపై నా సినిమాలకు కూడా ట్రైలర్లు కట్ చేయను అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

# సినిమాలు మానేసి హిమాలయాలకు వెళ్లిపోదాం అనుకున్నా

## నివేదా పేతురాజ్ ఎమోషనల్ కామెంట్స్

తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ నివేదా పేతురాజ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇటీవల జరిగిన 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో పాల్గొని తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టకాలం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. 2023లో నేను సినిమాలు పూర్తిగా మానేయాలని అనుకున్నాను. నా జీవితం తప్పుడు దారుల్లో వెళ్తోందని, కొన్ని తప్పు నిర్ణయాలు తీసుకున్నానని అప్పట్లో అనిపించింది. ఆ సమయంలో నేను చాలా కన్ఫ్యూజన్‌లో ఉన్నాను అని వెల్లడించారు. కానీ ఇప్పుడు 'సింగ్ గీతం' సినిమాతో మళ్లీ జీవితంలో సరైన దారిలోకి వచ్చాను. ఈ సినిమా నాకు కొత్త జీవితాన్ని ఇచ్చింది. నాగ్ అశ్విన్ లేకపోతే ఈ రోజు నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. బహుశా హిమాలయాల్లో ధ్యానం చేసుకుంటూ ఉండేదాన్ని. ఈ సినిమా మంచి ఫలితం ఇస్తుందని నమ్మాను. సినిమా చూసిన తర్వాత నేను భావోద్వేగానికి లోనై ఏడ్చాను అని చెప్పారు. నివేదా చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. ముఖ్యంగా తప్పు నిర్ణయాలు తీసుకున్నాను , "సినిమాలు మానేద్దాం అనుకున్నాను", "హిమాలయాలకు వెళ్లిపోదాం అనిపించింది" వంటి మాటలు ఆమె వ్యక్తిగత జీవితంలో జరిగిన పరిణామాల గురించేనా అనే సందేహాలను అభిమానుల్లో రేకెత్తిస్తున్నాయి. తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ నివేదా పేతురాజ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇటీవల జరిగిన 'సింగ్ గీతం' సక్సెస్ మీట్‌లో పాల్గొని తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌లో ఎదుర్కొన్న కష్టకాలం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. కొంతమంది నెటిజన్లు ఆమె విఫలమైన రిలేషన్‌షిప్‌ను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం జీవితంలో ఎదురైన ఒత్తిళ్లు, కెరీర్ పరమైన నిరాశల గురించే మాట్లాడి ఉండొచ్చని చెబుతున్నారు. అయితే ఈ విషయంపై నివేదా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.ఏదేమైనా, ఒక దశలో సినిమాలకు గుడ్‌బై చెప్పాలనుకున్న నివేదా పేతురాజ్ ఇప్పుడు మళ్లీ సినిమాల్లో చురుకుగా కనిపించేందుకు సిద్ధమవుతుండటం అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. 'సింగ్ గీతం'తో ఆమెకు కొత్త ఆరంభం లభించిందని, ఇకపై మరిన్ని మంచి పాత్రల్లో ఆమెను చూడాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.








# స్టేజ్ పై అందరి ముందు విజయ్ మీసం మెలేసిన రష్మిక

క్యూట్ ఫొటోలు వైరల్ టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి తన సేవా కార్యక్రమాలతో అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల తన పెళ్లి రిసెప్షన్ సందర్భంగా సొంత గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలుస్తానని ప్రకటించిన విజయ్.. ఇప్పుడు ఆ మాటను కార్యరూపంలో చూపించారు.ఇక విజయ్ దేవరకొండ తన భార్య రష్మికతో కలిసి స్వగ్రామమైన తుమ్మన్‌పేటను సందర్శించారు. టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి తన సేవా కార్యక్రమాలతో అభిమానుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల తన పెళ్లి రిసెప్షన్ సందర్భంగా సొంత గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలుస్తానని ప్రకటించిన విజయ్.. ఇప్పుడు ఆ మాటను కార్యరూపంలో చూపించారు. గ్రామస్థుల మధ్య ఎంతో ఆప్యాయంగా గడిపిన ఆయన, 'ది దేవరకొండ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న 9వ, 10వ తరగతి టాపర్ విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు.



Publisher: AKULA SWATHI , printed at SUNDAY PRINTING PRESS, FLAT. NO.363B,1st FLOOR,MADHAVARAM NAGAR COLONY ,RANGAREDDY, TELANGANA - 500072 .
Published at H.NO.15-56/1, Village & Mandal CHERIAL , SIDDIPET District ,Telangana state - 506223, Editor :THADEM PRASHANTH Cell :9000306455